యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

## దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



నాల్గవ త్రిమాసము

అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**



11వ నివేదిక డిసెంబరు 13, 2025

# "ర్యాప్" సంగీతకారుడి నుండి బోధకుడిగా

**సెబాస్టియన్-చిలీ**

చిలీలో నివసించుచున్న యవ్వన బాలుడు సెబాస్టియన్. రెండు విభిన్నమైన జీవితాలు గడిపాడు.

గృహమందు మరియు హైస్కూల్‌లో మౌనంగా ఉండేవాడు. తెలివి తేటలు కలిగి విధేయుడిగా ఉండేవాడు. సబ్బాతు ఉదయమున తన తల్లిదండ్రులతో కలిసి చర్చికి వెళ్ళేవాడు. సంఘ బాధ్యతలను కూడా నిర్వహిస్తూ ఉండేవాడు.

కానీ, హైస్కూల్ ముగిసిన తరువాత, మరియు సబ్బాతు రోజున చర్చి ఆరాధన తరువాత తన ప్రదర్శనలలో పెద్ద సంఖ్యలో జనాన్ని ఆకర్షించే 'ర్యాప్' సంగీతకారుడిగా ఉండేవాడు.

సెబాస్టియన్ సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ గృహంలో పుట్టి పెరిగాడు. అతడు చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడు, అతని తల్లిదండ్రులు చిలీలోని అనేక ఎడ్వెంటిస్ట్ పాఠశాలల్లో దేవుని సేవకు సమర్పించుకున్న ఉపాధ్యాయులుగా పనిచేశారు.

యుక్తవయస్సులో సెబాస్టియన్ చర్చిపై ఆసక్తి చూపలేదు. చర్చిలో బోధించే ఏకైక విషయం మార్పులేనిదని అతడు భావించాడు. తన జీవితమంతా దేవునిన గూర్చి విన్నాడు కాని, దేవునితో సరియైన సంబంధం పెంపొందించు కొనలేకపోయాడు. దేవుని గురించి అతనికి తెలిసినదంతా చర్చిలో అతడు వినినదే. దేవుని ప్రణాళికలో అతడు చేర్చబడలేదని అనిపించింది.

హిప్-హాప్ సంగీతం చిలీ మరియు దక్షిణ అమెరికా అంతటా వ్యాపించింది. అందులో భాగమైన 'ర్యాప్' సంగీతం -4 సంవత్సరాల సెబాస్టియన్ మంత్రముగ్గిడిని (మిప్పజైట్) చేసింది. ర్యాఫ్ సంగీతం వినినప్పుడు, తాను రూపొంతరం చెందినట్లు అతడు భావించేవాడు. ముఖ్యంగా ఫ్రి స్టైల్ రాప్ సంగీతం పట్ల సెబాస్టియన్ ఆకర్షితుడయ్యాడు. సంగీతం వాయిద్యాలు వాయించేవాడు. పెద్ద శబ్దంతో ఉద్రకేం కలిగించే బీట్ వాయించినప్పుడు, దానికి తగినట్లు పదాలను జతచేసి ప్రజలను ఉర్రూతలూంగించ హిప్-హాప్ సంగీతం యొక్క సెబాయిస్టియన్ ర్యాప్ యుద్ధాలు (మాటల ద్వారా ఘర్షణ) అనే పోటీలలో పాల్గొనుటకు ఇతర టీనేజర్లతో చేరాడు. ఈ పోటీలలో పాల్గొనేవారు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి. తడబాటు లేకుండా ప్రవావం వలె మాట్లడగలి ఉండాలి. తడబటు లేకుండా ప్రవాహం వలె మాట్లాడగలిగాలి. ఎదుటివారిని ఓడించుటకు అవమానకరమైన మాటలు ఉపయోగించి వాదించాలి. మతం వంటి అంశాలపై వాదించుకొని ఒకరినొకరు అవమానించుకున్నారు. సెబాస్టియన్ ఈ

పోటీలో గెలిచినప్పుడు, అతని స్నేహితులు ఇలాంటి పోటీలలో పాల్గొనమని అతనిని ప్రోత్సహించారు.. వయస్సు వారితో పట్టణము యొక్క పార్కులతో పోటీ పడ్డాడు.

ఒక సబ్బాతు మధ్యాహ్నం సాతానుని గురించి జరిగిన చర్చికి సెబాస్టియన్ సాతానును విజయవంతంగా సమర్థించడం ద్వారా రాప్ యుద్ధంలో గెలిచాడు.  ఈ విజయంను ఎంతో ఆనందించాడు. రాప్ యుద్ధాలలో సాధారణంగా ఉపయోగించే, మద్య మరియు ఇతర పదార్ధాలను సబాస్టియన్ సేవించాడు. మద్యం, మరియు ఇతర పదార్ధాతాలను సెబాస్టియన్ ఉపయోగించే, మద్యం మరియు ఇతర పదార్ధాలను సెబాస్టియన్ సేవించాడు. ఎప్పుడూ 'హిప్-హాప్) సంగీతాన్నే ఉండేవాడు.

ఏదో ఒక విధంగా అతడు తన రెండు రకాల జీవితాన్ని గడిచిపోయాయి. అప్పుడు అప్పుడు కోవిడ్ వచ్చింది. చిలీ అంతటా 'లాక్‌డౌన్) విధించడంతో సెబాస్టియన్ బయటకు వెళ్ళలేక ఇట్లోనే చిక్కుకుడి పోయాడు. ఆన్‌లైన్ త్రీరీ ర్వాప్ యుద్దాలు కనుగొన్నాడు. కాని అవి తాను పాల్గొనిన వాటివలె లేవు. వెలుపటకు కనబడని అతని ఈచకటి కనసాగించుటకు వీలులేదు.

మొట్టమొదటిసారిగా సెబాస్టియన్ దేవునిని గురించి ఆలోచించాడు. అతని మనస్సంతా శూన్యం అన్పించింది. మరియు దేవునిని గురించి తెలుసుకోవలెనన్న కోరిక అతనిలో ఎక్కువయైంది. అతడు ప్రతిరోజు కుటుంబ ఆరాధనలో పాల్గొనేవాడు. కానీ దేవునితో వ్యక్తిగత సంబంధం కలిగియుండుటను గూర్చి అతడు ఎప్పుడూ ఆలోచించలేదు. దేవునిని తెలుసుకొనుటకు సరియైన మార్గం, బైబిలును చదవడం మరియు ప్రార్థన చేయుటని ఎవరూ అతనికి బైబిలును చదవడం మరియు చేయుటయని ఎవరూ అతనికి చెప్పలేదు.

సెబాస్టియన్ యేసుక్రీస్తుతో సంబంధం కలిగి ఉండాలని కోరుకున్నాడు. మరి యేసుక్రీస్తు కూడా తనవలె కోరుచున్నాడా అని ఆశ్చర్యపోయాడు. అది తెలుసుకొనుటకు, ప్రతిరోజూ ఉదయముననే యేసుక్రీస్తుతో సమయం గడుపునట్లు తనకు మెలుకువ వచ్చునట్లు సహాయం చేయుమని యేసుప్రభువుకు ప్రార్థనా విజ్ఞాపన చేశాడు. సాధారణంగా సెబాస్టియన్ ఉదయాన్న చాలా ఆలస్యంగా నిద్రలేస్తాడు. కానీ అతడు ప్రార్థనా విజ్ఞాపన చేసిన తర్వాత ప్రతిరోజు ఉదయం 5 లేక 6 గంటలకు మేల్కొనడం జరిగింది. అందుకు అతడు సంతోషించాడు మరియు ఉపశమనం పొందాడు. "నేను సజీవుడనైన దేవుడను. మీతో సంబంధం కలిగి యుండుటకు ఆసక్తి కలిగియున్నాను" అని యేసుక్రీస్తు తనతో చెబుతున్నాడని సబాస్టియన్‌కు ఖచ్చితంగా తెలుసు.

సెబాస్టియన్ బైబిలును చదువుచున్నప్పుడు, అది ఒక పుస్తకం కంటే ఎక్కువ అని అతడు గ్రహించాడు. బైబిలు నందలి వచనములు రాప్ సంగీత పదములకంటే ఎంతో లోతైన భావము కలిగి ఆకర్షణీయంగా ఉన్నట్లు గ్రహించాడు. మొదటిసారిగా తన మనస్సు శూన్యంగా ఉన్నట్లు అన్పించడం లేదు. తాను ఒంటరిగా నున్నట్లు కూడా భావించలేదు. కోవిడ్ మహమ్మారి సమయంలో అతడు బైబిలును చదవడంలోనూ మరియు ప్రార్థనలోనూ అనేక గంటలు గడిపాడు.

కోవిడ్ ఆంక్షలు తొలగించబడినప్పుడు, గ్రంథవిక్రయ సేవ చేయు ఎడ్వెంటిస్ట్ యువజన బృందంతో కలిసి పుస్తకాలు ఇంటింటికీ వెళ్ళి అమ్మసాగాడు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రారంభమైన అతనిలోని అంతర్గత పరివర్తనను గ్రంథ విక్రయసేవ అనుభవం బలోపేత చేసింది. అతడు యేసు పట్ల తన ప్రేమను పంచుకున్నప్పుడు, దేవుడు తనను పాస్టర్‌గా ఉండుటకు పిలుచుచున్నాడని సెబాస్టియన్ గ్రహించాడు.

ఇప్పుడు సెబాస్టియన్‌కు 21 సంవత్సరాలు మరియు చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో థియాలజీ చదువుచున్నాడు. అతనిని ఒక స్టార్ స్టూడెంట్‌గా అనగా విద్యాపరంగా ఉన్నతమైన మార్కులు సంపాదిస్తూ, చురుకైన విద్యార్థిగా బలమైన వ్యక్తిగత లక్షణాలు కలిగిన అత్యంత విజయవంతమైన విద్యార్థియని ఉపాధ్యాయులు పరిగణిస్తారు.

దక్షిణ అమెరికా వారు నిర్వహించిన క్రియేషన్ కాన్ఫరెన్స్‌కు హాజరగుటకు సెబాస్టియన్‌ను ఎంపిక చేసి 'బిలీవియా'కు పంపారు. సెబాస్టియన్ విద్యార్థి చాప్లిన్‌గా కూడా పని చేస్తున్నాడు.

తనకు చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో చదువుకునే అవకాశం ఇచ్చినందులకు సెబాస్టియన్ దేవునికి కృతజ్ఞతలు తెలిపాడు. "నేను గతంలో ఎక్కడ ఉన్నానో, ఏమైయున్నానో, ఇప్పుడు ఎక్కడ ఉన్నానో చూస్తున్నాను. నా జీవితంలో తీవ్రమైన తేడా ఉన్నది. నేను నా జీవనశైలిని, నా ఆలోచనలను, నేను వినే విషయాలను, మరియు తినే ఆహారమును మార్చుకొనవలసివచ్చింది. దేవుడు ఇప్పటికీ నాలో పనిచేస్తున్నాడు. ఆయన నన్ను పిలిచిన పిలుపుకు నేను అర్హుడను కావాలని ఆశిస్తున్నాను" అని సెబాస్టియన్ అంటున్నారు.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలను "క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్" అని కూడా పిలుస్తారు. ఈ కానుకలలో కొంతభాగం చిలీలోని 'చిల్లాన్'నందలి చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ యొక్క డార్మిటరీ విస్తరణకు వినియోగించబడుచున్నది. ప్రస్తుతం యూనివర్సిటీలో 3 వేల మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎక్కువమంది ఎడ్వెంటిస్ట్‌లు కాదు. వారు క్యాంపస్ వెలుపట నివసిస్తున్నారు. ఈ త్రిమాసపు 13వ సబ్బాతు కానుకల ద్వారా 50 మంది విద్యార్థులు క్యాంపస్‌లోని డార్మిటరీలో నివసించడానికి వీలుకలుగుతుంది. ఈ దర్మిటరీలు అందరికీ అవసరమే. అయితే ముఖ్యంగా చాలా దూర ప్రాంతాలనుండి యూనివర్సిటీకి వచ్చి, ఎడ్వెంటిస్ట్ చర్చీలలో మరియు పాఠశాలలో పనిచేయుటకొరకు చదువుచున్న ఎడ్వెంటిస్ట్ థియాలజీ మరియు ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఇవి ఎంతో అవసరం. ఈ కానుకలతో నిర్మితమగు డార్మీటరీలలో ఒక దానిలో సెబాస్టియన్ నివసిస్తున్నాడు.

ఈ ప్రాజెక్టు కొరకు ధారాళంగా కానుకలు సమర్పించుటకు మీరు ప్రణాళిక కలిగియున్నందులకై మీకు కృతజ్ఞతలు.

–ఆండ్రూ మెక్ ఛెస్నీ